TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 238 | శుక్రవారం 21-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

## 'వందేమాతరాన్ని విడగొట్టి.. దేశ విభజనకు పునాది వేసి':

### కాంగ్రెస్‌పై అమిత్ షా ధ్వజం

జాతీయ గేయం 'వందేమాతరం'ను పూర్తిగా ఆలపించే విషయంలో భాజపా-కాంగ్రెస్ మధ్య మొదలైన వివాదం మరింత ముదురుతోంది. ఈ గేయాన్ని పూర్తిగా పాడబోమంటూ కాంగ్రెస్ చేసిన ప్రకటనపై భాజపా నేతలు మండిపడుతున్నారు. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆ పార్టీ అవమానిస్తోందని దుయ్యబట్టారు. వారి బుజ్జగింపు రాజకీయ విధానాలకు ఇది నిదర్శనమని విమర్శించారు.

"కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ నిన్న అనూహ్యమైన, దేశ వ్యతిరేక నిర్ణయం తీసుకుంది.



2లో

## సోనియా గాంధీ ఆత్మకథ..

## రాహుల్ భావోద్వేగ పోస్ట్

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జీవిత ప్రయాణంపై 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట రాసిన 544 పేజీల ఆత్మకథ నవంబరు 10న పాఠకుల ముందుకు రానుంది. తన మాతృమూర్తి జీవిత కథ పుస్తక రూపంలో రానున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. "అమ్మా.. నిన్ను నాన్ననూ కలిసి చివరిసారి చూసి 35 ఏళ్లకు పైగా దాటింది. నాన్న వెళ్లిపోయినప్పటి నుంచి ప్రతి సవాల్‌ను నువ్వు ఎంతో ధైర్యం, గౌరవంతో ఎదుర్కొన్నావు. నువ్వు ఎదుర్కొన్న కష్టాలు ఏంటో ప్రియాంకకు, నాకు మాత్రమే తెలుసు" అని రాహుల్ ఎక్స్‌లో భావోద్వేగపూరితంగా రాసుకొచ్చారు. తన తల్లి ఆత్మకథను లక్షల మంది చదవబోతున్నందుకు గర్వంగా ఉందన్నారు. వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ బహిరంగంగా చెప్పేందుకు ఇష్టపడని ఆమెకు.. ఈ కథను ప్రపంచంతో పంచుకోవడం ఎంత కష్టమో తనకు తెలుసన్నారు. గురువారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా "పాపా తన అందమైన సోనియాను చూసి గర్వంగా నవ్వుతూ ఉండొచ్చు" అని రాహుల్ పేర్కొన్నారు.



2లో

### ప్రగతి ప్రదాత కోసం

## పాదయాత్ర..

### ఆదివాసి బిడ్డలను సన్మానించిన కేసీఆర్






### పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి సంఘీబావం ప్రకటిస్తున్నా..

అన్ని విధాలుగా అండగా బీఆర్ఎస్ పార్టీ : కేటీఆర్



జీవో 97ను వెంటనే వెనక్కి తీసుకోవాలి: కేటీఆర్ డిమాండ్

పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు

విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 తీసుకొచ్చిందని విమర్శ

### కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం:

## మహేశ్‌కుమార్ గౌడ్

నిజామాబాద్: పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. గురువారం నిజామాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిన్నారెడ్డి, కొండా సుస్మిత వ్యాఖ్యలపై స్పందించారు. "కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండిస్తున్నా. మంత్రి కొండా సురేఖ ఎన్నోఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. కుమార్తె వ్యాఖ్యలపై ఆమె వివరణ కోరాం. నిన్ననే షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చాక ఏం చేయాలో ఆలోచిస్తాం. పోచారం శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలపై ఆయనతో మాట్లాడాం. పోచారం ఆవేదనను అర్థం చేసుకున్నాం. ఎవరికి టికెట్ ఇవ్వాలో ఎన్నికల కమిటీ, సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకుంటుంది.



ఎవరికి వారు పోటీ చేస్తామని ప్రకటించడం సరికాదు. 22ఏపై బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తోంది. కిందిస్థాయిలో జరిగిన తప్పిదాలను సరిదిద్దాలని సీఎం అధికారులను ఆదేశించారు" అని మహేశ్‌గౌడ్ తెలిపారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

### పరీక్ష నిర్వహణ, నియామకాల్లో తీవ్ర లోపాలు

- స్పోర్ట్స్ కోటా భర్తీలో నిబంధనల ఉల్లంఘన
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి డిమాండ్



2లో

## కాపుల సంక్షేమానికి

## రూ.11,285 కోట్లు

- రెండేళ్లలో 51.56 లక్షల మంది కాపులకు లబ్ధి
- శాసనమండలిలో మంత్రి సవిత వెల్లడి
- కాపు కార్పొరేషన్‌కు ఏటా భారీగా నిధులు
- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రశ్నకు సమాధానం



2లో

## సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం..

## నన్ను బాధ్యురాలిని చేయొద్దు: కొండా సురేఖ

హైదరాబాద్: టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీఏసీ) ఇచ్చిన షోకాజ్ నోటీసులపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో డీఏసీ వివరణ కోరిన విషయం తెలిసిందే. దీంతో కొండా సురేఖ స్పందిస్తూ క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చారు. ఈ మేరకు కమిటీ ఛైర్మన్ మల్లు రవికి లేఖ రాశారు.



**పరకాల నుంచే పోటీ చేస్తా.. సీఎం రేవంత్ లక్ష్యంగా సుస్మితా విమర్శలు**

"నా కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలు. సుస్మిత వ్యాఖ్యల వ్యవహారంలో నా ప్రమేయం లేదని గుర్తించాలి. సుస్మిత వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలిని చేయడం సరికాదు. నాకు సంబంధం లేని అంశంలో నా వివరణ కోరడం సముచితం కాదు. కాంగ్రెస్ నాయకత్వం, పార్టీ నియమావళిపై నాకు గౌరవముంది. షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలి"అని కొండా సురేఖ పేర్కొన్నారు.

## గోదావరి పుష్కరాలకు

## రూ.1,294 కోట్ల నిధులు



- పుష్కరాల నిర్వహణకు పురపాలక శాఖకు రూ.150 కోట్లు
- మున్సిపాలిటీల అభివృద్ధికి పథకాల ద్వారా రూ.1,144 కోట్లు
- అదనపు నిధుల మంజూరు కోసం కేంద్రానికి ముఖ్యమంత్రి లేఖ
- శాసనమండలిలో మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

2లో

## జర్నలిస్టులకు హౌసింగ్ సౌకర్యం కల్పించాలి



2లో

- శాసనసభ జీరో అవర్‌లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రస్తావన
- అత్యల్ప వేతనాలతో పనిచేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇల్లు సవాల్
- అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి
- గతంలో తెచ్చిన జీవో నెం. 67, 107లను అమలు చేయాలని విజ్ఞప్తి

# సంపాదకీయం

## నవీన కాలానికి

# నవ జాతీయగీతం!

సదా కొత్తదనాన్ని ఆవాహన చేసుకోవడమే జీవ ధర్మం. మన కాలానికి అవసరమైన ఒక కొత్త జాతీయ గీతాన్ని సృజించాలని యువభారతీయులకు గుల్జార్ పిలుపునిచ్చారు. దేశం 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరుపుకున్న మరో మూడు రోజులకు గుల్జార్ 92వ ఏట ప్రవేశించారు. 'జనగణమన' లేదా 'వందేమాతరం' స్థానాన్ని భర్తీ చేసేందుకు కాకుండా సమకాలీన విభజనవాద రాజకీయాలను త్రోసిపుచ్చి, జాతిజీవనంలోని అపార వైవిధ్యాన్ని గౌరవించే ఒక అనుబంధ జాతీయ గీతాన్ని సృష్టించాల్సిన అవసరమున్నదని గుల్జార్ విజ్ఞప్తి చేశారు. తాము భారతీయులమనే ప్రగాఢ ఐక్యతా భావాన్ని పెంపొందించే ఒక కొత్త దేశభక్తి గీతాన్ని సృజించుకోవాలని అన్నారు. వర్తమాన భారతదేశం గొప్పదనాన్ని కీర్తించడంలో దశాబ్దాల నాటి పాత పాటలపై ఆధారపడకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. సమకాలీన భారతీయ సమాజంలోని విభిన్న స్వరాలను ప్రతిబింబించేలా జాతీయ అస్తిత్వాన్ని పునర్ నిర్వచించుకోవాలని గుల్జార్ అన్నారు.తన కొత్త గీతం 'ఏక్ అకేలా హిందుస్థానీ, దో మిలే తో హిందుస్థాన్' వీడియో విడుదల సందర్భంగా గుల్జార్ ఆ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి సాంస్కృతిక వైవిధ్యం ద్వారా ఆత్మీయత, ఐక్యతా భావాన్ని శ్రోత మనసులో నెలకొల్పే 'మిలే సుర్ మేరా తుమ్హారా' లాంటి గీతమది.గుల్జార్‌కు ప్రగాఢ అభిమానినే అయినప్పటికీ ఆయన సృజించిన 'ఏక్ అకేలా హిందుస్థానీ' ఇప్పుడు మనకు అవసరమైన కొత్త దేశభక్తి గీతం అని నేను భావించడం లేదు. అలా భావించాలని కవి కూడా కోరుకోలేదు. మన కాలానికి అవసరమైన కొత్త దేశభక్తి గీతాన్ని సృష్టించమని యువ భారతీయులను ఆయన ఆహ్వానించారు.ఆనందప్రదమైన విషయమేమిటంటే రవీంద్రుని 'జనగణమన' గానీ, బంకించంద్ర 'వందేమాతరం' గానీ తమ ప్రేరణాత్మక గుణాన్ని కోల్పోలేదు, కోల్పోవు కూడా. ఆ అజరామర గీతాల విశిష్ట చారిత్రక ప్రస్థానాన్ని టి.ఎమ్.కృష్ణ తన ఇటీవలి పుస్తకం 'ఔవ ఁష్టవ ౄవశీజూశ్రీవ శీట ×అఁఱు: ణవషశీఁఱఅస్త్ర ూ చీఫ్ఱశీఅ'ం ూఎఎశీశ్రీం'లో విపులంగా వివరించారు. నా తరం భారతీయులు 'జనగణమన' వినపడగానే గౌరవపూర్వకంగా లేచి నిలబడేవారు. ఆ ఆచారం కాలం గడుస్తున్న కొద్దీ కొత్త అర్థాలను సంతరించుకున్నది. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమింప చేయడంలో ఆ అధికారిక జాతీయ గీతం అశేష ప్రజలకు ఎనలేని స్ఫూర్తినిచ్చింది. బంకించంద్ర 'వందేమాతరం' కూడా అంతే స్ఫూర్తిదాయకమైనది. ఆకాశవాణి విన్పించే 'వందేమాతరం' కాకుండా 'ఆనంద్ మఠ్' సినిమాలోని పాటే నాకు బాగా నచ్చింది. ఈ రెండు గీతాలూ పవిత్రమైనవి, ఉత్కృష్టమైనవి, అన్ని సందర్భాలలోను ఆలాపించేందుకు యుక్తమైనవి.

దేశభక్తి గీతాల పట్ల అనురక్తి, గౌరవభావం నిండుగా వ్యక్తమైన భారతదేశంలో నేను పెరిగాను. ఇక్బాల్ 'సారే జహాన్ సే అచ్చా, హిందుస్థాన్ హమారా'ను విస్మరించగలమా? స్వాతంత్ర్యోద్యమం నుంచి మనకు వారసత్వంగా సంక్రమించిన ఉదాత్తగీతమది. భారత జాతీయవాదం సంకుచితమైనదికాదు. మన పొరుగుదేశం, శత్రు రాజ్యం పట్ల వ్యతిరేక భావాలను పురిగొల్పేదికాదు. 'జో జిసాసే మిలా సీఖా హమ్నే/ గైరోంకో భీ అప్నాయ హమ్నే' (కలిసిన ప్రతి ఒక్కరి నుండి నేర్చుకున్నాం, అపరిచితులను కూడా సొంతవారిగా స్వీకరించాం) అన్న విశ్వ దృక్పథంతో మన జాతీయవాదం భారత్‌ను విశిష్టంగా నిర్వచించింది. 1960లు, 1970ల్లోని మా బోటి పిల్లలకు 'ఆవో బచ్చే తుమ్హే దిఖాయే', 'హమ్ లాయేహై తూఫాన్ సే' మొదలైన దేశభక్తిగీతాలు ఆదర్శవంతమైన దేశాన్ని నిర్మించాలని ప్రబోధించాయి. మంచి పౌరులుగా ఎదిగేందుకు అవి స్ఫూర్తినిచ్చాయి. ఇక్బాల్ అజరామర గీతంలోని 'మజ్హబ్ నహీ సిఖాతా ఆపస్ మే బైర్ రఖ్నా' (ఒకరి పట్ల ఒకరు ద్వేషాన్ని పెంచుకోవాలని మతం బోధించదు) అన్న సత్యాన్నే సాహిర్ సుప్రసిద్ధ సినిమా గీతం 'తూ హిందు బనేగా నా ముసల్మాన్ బనేగా, ఇన్సాన్ కీ ఔలాద్ హై ఇన్సాన్ బనేగా' (ఒక బిడ్డకు ఏ మతం ముద్ర వేయకముందే వారు మొదట మనుషులుగా జన్మిస్తారు)లో కూడా ప్రతిధ్వనించింది. 'అప్నీ అజాదీ కో హమ్ హర్గిజ్ మిటా సక్తే నహీ' మొదలైన పాటలు స్వాతంత్ర్యం విలువను ఉద్ఘాటించాయి, 'సాథీ హాత్ బఢానా', 'చోడో కల్ కీ బాతే' మొదలైనవి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రతి భారతీయుడినీ ఆహ్వానించాయి. తోటి మనుషులకు సేవ చేయడమే దేశాన్ని ఆరాధించడమని నా బాల్యంలో మేము పాడిన దేశభక్తి గీతాలు ఉద్బోధించాయి. ఈ ఉదాత్త భావనే నేను విశ్వసించే జాతీయవాదం. 1962, 1965, 1971 యుద్ధాల చరిత్ర ఆధారంగా నిర్మించిన సినిమా గీతాలు 'ఆయే మేరే వతన్ కే లోగో', 'కర్ చలే హమ్ ఫిదా' మొదలైన గీతాలు కూడా ఉదాత్త దేశభక్తిని ప్రేరేపించాయి గానీ సంకుచిత జాతీయోన్మాదాన్ని రెచ్చగొట్టలేదు. మనోజ్‌కుమార్ ప్రాచుర్యంలోకి తెచ్చిన దేశభక్తి కూడా నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చింది. అది నిరాడంబర దేశభక్తి. మా చిన్నతనంలో సినిమాలు చూడడానికి మా పెద్దలు అనుమతించేవారు కాదు. ప్రస్తావిత గీతాలు అన్నిటినీ తెరపై చూడడం కంటే రేడియో ద్వారానే ఎక్కువగా వింటుండేవాళ్లం.ఇప్పటి దేశభక్తిగీతాలు నాకు అంతగా స్ఫూర్తినివ్వడం లేదు. వాటితో మమేకం కాలేకపోతున్నాను. ఆస్వాదించలేకపోతున్నాను. రాజకీయ స్పృహతో రాసిన కవిత్వం అర్థవంతమైనది. అటువంటి కవితలను తరచు చదువుతుంటాను. ప్రసిద్ధ కవి రఘువీర్ సహాయ్ వ్యంగ్య కవిత 'అధినాయక్' స్వాతంత్ర్యానంతరం కూడా సామాన్య ప్రజల దుస్థితి మారలేదని అధిక్షేపించింది. వినోద్ కుమార్ శుక్లా 'లగ్భగ్ జైహింద్' దేశభక్తి సూత్రాలకు, వాస్తవ మానవ శ్రేయస్సుకు మధ్య ఉన్న అంతరాన్ని బహిర్గతం చేసింది. సర్వేశ్వర్ దయాళ్ సక్సేనా, దుష్యంత్ కుమార్ కవితలు ప్రజల నిరాశా నిస్పృహలను ప్రభావశీలంగా వ్యక్తం చేశాయి. ఉదాత్త దేశభక్తిగీతాల కోసం నా అన్వేషణ నన్ను ఫైజ్ అహ్మద్ ఫైజ్, ఇక్బాల్ బానో కవిత్వానికి తీసుకువెళ్లాయి. జనప్రియ హిందీ గీతాలు, పాటలకు నా పఠనాసక్తులలో చోటు లేదు. అలా అని నేను వాటిని వినకపోలేదు. 'చక్ దే ఇండియా' నా హృదయాన్ని తాకింది. 'సందేశే ఆతే హై' స్ఫూర్తిదాయక గీతమే కానీ 'కర్ చలే హమ్ ఫిదా'లా భావావేశం కలిగించేది కాదు. 'యే జో దేశ్ హై తేరా' అనుభూతించడానికి అవసరమైన ప్రవాస జీవితానుభవాలు నాకు లేవు. 'మా తుఝే సలామ్' సంగీత బాణీ అత్యాధునికంగా ఉంటుంది. అయితే ఆ చరణాలలోని భాష పాత శైలిలో ఉంటుంది. దాని సందేశం కూడా గతించిన కాలపు దేశభక్తి ప్రపూరితంగా ఉంటుంది. ఈ రీతికి 'రంగ్ దే బసంతి' కొంచెం మినహాయింపు. దేశభక్తి, ప్రభుత్వ విధేయత మధ్య తేడాను ఈ గీతం స్పష్టంగా ఎత్తి చూపుతుంది. సరే, గత ఒక దశాబ్ద కాలంలో 'తేరీ మిట్టీ', 'చల్లా' మొదలైన పాటలు బాగా ప్రజాదరణ పొందాయి. తీవ్ర జాతీయవాదాన్ని ప్రబోధించే ఆ పాటలు నా చిన్ననాటి మానవీయ జాతీయవాదానికి భిన్నమైనవి, విరుద్ధమైనవి.కొత్త దేశభక్తి గీతాన్ని సృజించాలని యువ భారతీయులకు గుల్జార్ ఇచ్చిన పిలుపు సమయోచితమైనది. అయితే స్వాతంత్ర్య శతాబ్దికి వడివడిగా పురోగమిస్తోన్న భారత్‌కు అవసరమైన జాతీయ గీతాన్ని సృష్టించేందుకు సాహిత్య ప్రతిభ, సంగీత మేధస్సు మాత్రమే సరిపోవు. భారత్ భావనకు ఒక కొత్త నిర్వచనమిచ్చే దార్శనికత అవసరం. నేటి సంకుచిత జాతీయవాద దృక్కోణాలను విడనాడి ప్రతి పౌరుడిని గౌరవించే మానవత, సమ్మిళిత దృక్పథాన్ని కొత్త దేశభక్తి గీతం విస్పష్టంగా ఆవిష్కరించాలి. అటువంటి స్ఫూర్తిదాయక జాతీయ గీతమే భారతదేశాన్ని పునః సృష్టించగలుగుతుంది. దళితులు ఆదివాసులు, మహిళలు, మైనారిటీలతో సహా సమస్త అణగారిన వర్గాలవారు ఒక వినూత్న చైతన్యంతో తమ గళాలను విన్పిస్తున్న కాలమిది. జాగృతమవుతున్న నవభారత వాణిలో వారి గొంతుకలు ప్రతిధ్వనించకపోతే ఎలా? నవ భావ భారతం తేజరిల్లాలన్నా, విస్తరిల్లాలన్నా ఇప్పటివరకు విస్మరణకు గురైన సామాజికవర్గాల వాణికి సముచిత న్యాయం చేయాలి.

# కాపుల సంక్షేమానికి రూ.11,285 కోట్లు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 20:**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కాపు కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాల కింద రూ.11,285.72 కోట్లతో 51,56,172 మందికి లబ్ధి చేకూర్చినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శాసనమండలిలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. కాపుల అభివృద్ధికి ఏటా నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.

బడ్జెట్ వారీగా నిధుల వ్యయం

2024-25లో రూ.4,646.99 కోట్లు కేటాయించి రూ.4,440.25 కోట్లతో 9,55,144 మందికి లబ్ధి చేకూర్చినట్లు మంత్రి వివరించారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.4,924.28 కోట్లు కేటాయించి, రూ.4,360.28 కోట్లతో 20,63,907 మందికి ప్రయోజనం కల్పించామని పేర్కొన్నారు.

ఈ ఏడాది ఖర్చు వివరాలు

2026-27 సంవత్సరానికి రూ.5,012.10 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ.2,485.19 కోట్లతో 21,37,121 మంది కాపులకు మేలు చేశామని మంత్రి సవిత తెలిపారు. కార్పొరేషన్ ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

మొదటిపేజీ తరువాయి

**తాడేపల్లి, ఆగస్టు 20 :**
డీఎస్సీ పరీక్షల నిర్వహణ, నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని, వీటిపై సమగ్రంగా సీబీఐతో దర్యాప్తు జరిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఒకే అధికారికి అప్పగించడం వల్ల పారదర్శకత లోపించిందన్నారు. ప్రశ్నల తయారీ విభాగంలోని వ్యక్తికి మొదటి ర్యాంకు రావడం, మెరిట్ జాబితాలను మార్చడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.

**స్పోర్ట్స్ కోటా నియామకాలపై అభ్యంతరం**

పరీక్ష రాయని వారికి సైతం ప్రత్యేక ఉత్తర్వులతో స్పోర్ట్స్ కోటాలో 372 ఉపాధ్యాయ పోస్టులను కేటాయించడం తీవ్రమైన తప్పిదమని జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులతో సాధారణ నియామకాలను పోల్చడం తగదన్నారు. వాస్తవమైన అర్హత కలిగిన క్రీడాకారులకు కాల్ లెటర్లు వచ్చినా పోస్టులు ఇవ్వకుండా నిరాకరించారని తెలిపారు. ఉద్యోగాల పేరిట సాగిన బేరసారాలు, ఫిర్యాదులపై సరైన విచారణ జరగలేదని, బాధ్యులుగా ఉన్నవారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**ఏపీపీఎస్సీ గ్రూప్-1 పై ఆరోపణలు నిరాధారం**

డీఎస్సీ వివాదాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే 2018 నాటి ఏపీపీఎస్సీ గ్రూప్-1 నియామకాలపై తప్పుడు విచారణలు చేయిస్తున్నారని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఆ ప్రక్రియలో ఎటువంటి లీకేజీలు జరగలేదని, కోర్టుల్లో సైతం నివేదికలు సమర్పించారని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో ఉన్నతాధికారుల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చడం సరికాదని హితవు పలికారు.

# 'వందేమాతరాన్ని విడగొట్టి.. దేశ విభజనకు పునాది వేసి':

మొదటిపేజీ తరువాయి

వందేమాతరం రెండు చరణాలే పాడుతామని తెలిపింది. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ నేనో విషయం గుర్తుచేయాలనుకుంటున్నా..! 1937లో ముస్లింలను బుజ్జగించడం కోసం.. వందేమాతర గేయాన్ని రెండుగా విడగొట్టి దేశ విభజనకు పునాది వేసింది. నాటి నుంచే ద్విజాతి సిద్ధాంతం బలపడి.. చివరకు దేశ విభజన జరిగి పాకిస్థాన్ ఉద్భవించింది" అని అమిత్ షా వెల్లడించారు.

**వందేమాతరం పూర్తిగా పాడం**

"కాంగ్రెస్ చేసిన ఆ చారిత్రక తప్పిదాన్ని ఇప్పుడు మోదీ సర్కారు సరిదిద్దింది. వందేమాతర గేయాన్ని పూర్తిగా ఆలపించడం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది. అంతేకాదు.. అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ఈ గేయాన్ని పూర్తిగా పాడలన్న మా నిర్ణయం చట్టబద్ధం కూడా..! కానీ, కాంగ్రెస్ దాన్ని విస్మరించింది. ఈ విషయంలో ఆ పార్టీ వైఖరి.. వారి అతివాద బుజ్జగింపు రాజకీయ విధానాన్ని ధ్రువీకరిస్తోంది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారు.. వందేమాతర గేయ రచయితతో పాటు.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎంతోమంది అమరవీరులను అవమానిస్తున్నారు" అని కేంద్రమంత్రి ధ్వజమెత్తారు.

"ఒకసారి వందేమాతరాన్ని రెండుగా విడగొట్టినందుకు ఎంత తీవ్రమైన పర్యవసానాలు ఎదుర్కొన్నామో మనందరికీ తెలుసు. ఇప్పుడు మరోసారి ఆ తప్పు జరగకుండా చూద్దాం. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని యావత్ దేశం ముక్తకంఠంతో వ్యతిరేకించాలి. బుజ్జగింపు రాజకీయాలు ఇక పనిచేయవు అని మనమంతా చాటిచెప్పాలి" అని అమిత్ షా పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో 'వందేమాతరం' గేయంపై కాంగ్రెస్ తమ దృఢ వైఖరిని ప్రకటించిన సంగతి తెలిసిందే. స్వాతంత్ర్యోద్యమ సమయంలో 1937లో తమ పార్టీ తీర్మానానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని, వందేమాతర గేయం తొలి రెండు చరణాలను మాత్రమే పాడుతామని స్పష్టం చేసింది.

# దక్షిణాది ప్రగతికి సమష్టి అడుగులు



రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరస్పర సహకారం, సమన్వయంతో పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు కలసికట్టుగా ముందుకు సాగితే దేశ అభివృద్ధికి మరింత బలమైన చోదకశక్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసంతోనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

కుప్పం మీదుగా బుల్లెట్ రైలు కారిడార్

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ రైలు కారిడార్‌ను అభివృద్ధి చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. అమరావతి-బెంగళూరు-చెన్నై నగరాలను అనుసంధానించే ఈ మార్గం మూడు రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలకు ఊతం ఇస్తుందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టుల ఏర్పాటు, దక్షిణ గ్రిడ్‌ను జాతీయ విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానం చేయడం, సంయుక్త నైపుణ్యాభివృద్ధి వ్యవస్థతో పాటు విపత్తుల సమయంలో ఆదుకునేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేయాలని సూచించారు.

తిరుపతి నుంచి అయోధ్య వరకు తీర్థయాత్ర సర్క్యూట్

దక్షిణాది ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఉత్తర భారతదేశంలోని ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, తీర్థయాత్ర సర్క్యూట్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం, మైసూరు ప్రాంతాలను వారణాసి, అయోధ్య, చార్‌ధామ్‌లతో అనుసంధానించడం వల్ల ఆధ్యాత్మిక పర్యాటకం విస్తరిస్తుందని తెలిపారు. దేశ జీడీపీలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా 31 శాతంగా ఉందని, 2047 నాటికి దక్షిణాది రాష్ట్రాలు 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని వివరించారు.

# గోదావరి పుష్కరాలకు రూ.1,294 కోట్ల నిధులు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 20 :**
రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణ, మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోందని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శాసనమండలిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. పుష్కరాల నిర్వహణ కోసం పురపాలక శాఖకు ఆర్థిక శాఖ రూ.150 కోట్లు కేటాయించిందని, అదనపు నిధుల కోసం ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశారని తెలిపారు.

పట్టణాల అభివృద్ధికి రూ.1,144 కోట్లు

పుష్కరాలు జరిగే ప్రాంతాల్లోని మున్సిపాలిటీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసం యూఐడీఎఫ్, యూసీఎఫ్ పథకాల ద్వారా రూ.1,144 కోట్లను కేటాయించినట్లు మంత్రి వివరించారు. ఈ నిధులను ఆయా పట్టణాల్లో వివిధ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని చెప్పారు.

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు

పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అవసరమైన పట్టణ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో పనులను వేగవంతం చేసి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు

# జర్నలిస్టులకు హౌసింగ్ సౌకర్యం కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 20 :**
ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ నిర్మాణ సౌకర్యం కల్పించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ వర్షాకాల సమావేశాల జీరో అవర్‌లో ఆమె మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేసే విలేకరులకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు.

**జర్నలిస్టుల సమస్యల ప్రస్తావన**

క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అత్యల్ప వేతనాలతో జీవనం సాగిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్దిష్ట పని వేళలు, స్థిరత్వం లేకపోవడం వల్ల సొంత ఇల్లు నిర్మించుకోవడం వారికి భారంగా మారిందని, ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని వివరించారు.

**జీవోలను అమలు చేయాలని విజ్ఞప్తి**

ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు కాలనీలు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో గతంలో విడుదల చేసిన జీవో నెం. 67, 107లను అమలు చేస్తూ, ప్రతి జిల్లాలో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహాలు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరారు.

# ప్రగతి ప్రదాత కోసం పాదయాత్ర..

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, ప్రగతి ప్రదాత కేసీఆర్ మరోసారి సీఎం కావాలని కోరుకుంటూ ఆసిఫాబాద్ జిల్లా నుంచి బయలు దేరిన ఇద్దరు అభిమానులు పాదయాత్రగా గురువారం ఎర్రవెల్లికి చేరుకున్నారు. నమ్మి మోసపోయి కాంగ్రెస్ ముసుగులో నాశనగాలాన్ని కొని తెచ్చుకున్న పాపానికి విముక్తి కలగాలంటే ' కేసీఆర్ పాలన కావాలే.. కేసీఆర్ మల్లా ముఖ్యమంత్రి గా రావాలే అని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షిస్తున్నారని చెప్పడానికి ఇద్దరు ఆదివాసి యువకులే ఆదర్శం.

ఆసిఫాబాద్ నియోజకవర్గం వాంకిడి నుంచి దాదాపు 300 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన జాడే తిరుపతి (ఆటో డ్రైవర్) దుర్గం శంకర్ (హోటల్ కార్మికుడు) అనే ఇద్దరు గిరిజన ఆదివాసీ బిడ్డలు(ూాఁఱఅఖుంఱ్ శీబ్ష్త్రం) 11 రోజులుగా రోజుకు సగటున 25 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో కేసీఆర్ ను కలిశారు.

ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారిని సాదరంగా ఆహ్వానించి యోగ క్షేమాలు తెలుసుకుని, వారి నిస్వార్థ సంకల్పానికి అధినేత భుజం తట్టి అభినందించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే అంకితభావంతోనే సుదీర్ఘ ప్రయాణం చేసినట్లు వారు వెల్లడించారు. 'మళ్లా మన ప్రభుత్వం వస్తున్నది. అప్పుడు తప్పకుండా నన్ను వచ్చి కలవండి' అంటూ వారి భుజం తట్టారు. అనంతరం వారికి వీడ్కోలు పలికిన కేసీఆర్ వారి కోసం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయడంతో సొంత ఊరికి బయలుదేరారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి సంఘీబావం ప్రకటిస్తున్నా..

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసేలా కాంగ్రెస్ సర్కార్ జీవో 97 తీసుకురాగా.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కొనసాగుతున్న విషయం తెలిసిందే. జీవో 97కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్వీ మద్దతుగా నిలిచి ఆందోళనల్లో పాల్గొంటుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు, వారితో బీఆర్ఎస్వీ కలిసి చేస్తున్నపోరాటానికి పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నట్టు ట్వీట్ చేశారు.ూశీశ్రీఱ‌అఎం

విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన వీడియోను ట్యాగ్ చేస్తూ.. రేవంత్ ప్రభుత్వం తీసుకున్న ఈ తప్పుడు నిర్ణయం వల్ల వేలాదిమంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందన్నారు. శాంతియుతంగా నిరసనను తెలుపుతున్న విద్యార్థుల మీద కొన్ని చోట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించిన దృశ్యాలు నన్ను కలచివేశాయి. విద్యార్థుల హక్కులను కాలరాయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జీవో 97ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా. ఇప్పటికే పలు నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఇక ముందు కూడా పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి అన్ని విధాలుగా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సోనియా గాంధీ ఆత్మకథ.. రాహుల్ భావోద్వేగ పోస్ట్

మొదటిపేజీ తరువాయి

నా గుండె కోత, నాకు కలిగిన నష్టాలే నన్ను రాజకీయాల్లోకి లాగాయి సోనియా తన జీవిత ప్రయాణంపై రాసిన ఆత్మకథను నాఫ్ ప్రచురణ సంస్థ నవంబరు 10న హార్డ్‌కవర్, ఈ-బుక్ రూపంలో విడుదల చేయనుంది. దీని ఆడియో ఎడిషన్‌ను పెంగ్విన్ రాండమ్ హౌస్ అందుబాటులోకి తీసుకురానుంది. తొలి ముద్రణలో లక్ష కాపీలను ముద్రించనున్నట్లు ప్రచురణకర్త తెలిపారు. మరోవైపు తన జీవితంలో జరిగిన కీలక ఘట్టాలు, విషయాలను పుస్తకంలో పంచుకున్నట్లు సోనియా తెలిపారు. ఇందులో రాజీవ్ గాంధీతో ప్రేమ, పెళ్లి వంటి విషయాలను పేర్కొన్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లోకి రావడం, అందుకు దారితీసిన పరిస్థితులను పంచుకున్నట్లు ఆమె వివరించారు. తన కుటుంబం గురించే ఎక్కువగా ప్రస్తావించినట్లు తెలిపారు. ఇంకా ఎన్నో అంశాలను ఆమె అందులో పంచుకున్నారు. 'నా జీవితాన్ని రాయడం అంత సులభంగా అనిపించలేదు. లోపలే దాచుకున్న అనుభవాలను బయటపెట్టాల్సి వచ్చింది" అని సోనియా తెలిపారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
21-08-2026

# బాధిత మహిళలు, చిన్నారులకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి.

**- బాధితులకు తక్షణమే సూచనలు , న్యాయ సలహాలు , సహాయం అందించాలి.**
**- భరోసా సెంటర్ కల్పిస్తున్న సేవలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.**
**- 'భరోసా' కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**




రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 20
జిల్లా కేంద్రంలో ఉన్న భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ గురువారం రోజున సందర్శించి లైంగిక,భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...మహిళల రక్షణకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని , మహిళలు, చిన్నారులపై వేధింపులు, లైంగిక దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.భరోసా సెంటర్ ద్వారా సత్వర సహాయం, న్యాయ పరిరక్షణతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించడం అత్యంత కీలకమని,భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితులని గౌరవప్రదంగా స్వాగతించి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భరోసా సెంటర్ అందిస్తున్న సేవలపై విద్యార్థులు, మహిళల్లో మరింత అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, భరోసా కేంద్రం సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని భరోసా సెంటర్ సిబ్బందికి ఎస్పీ సూచించారు.ఎస్పీ వెంట డిసిర్బీ సి.ఐ మొగిలి, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ ఎ. శిల్ప, లీగల్ సపోర్ట్ పర్సన్ లహారిక, సపోర్ట్ పర్సన్స్ స్వభావతి, రిచా, రిసెప్షనిస్ట్ మల్లేశ్వరి ఉన్నారు.

# భక్తులకు నాణ్యమైన వస్తువులు అందించాలి షాపు నిర్వాహకులకు ఆలయ ఈవో సూచన



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 20
శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న ప్రైవేట్ షాపుల నిర్వాహకులతో ఆలయ కార్యనిర్వహణ అధికారి (ఈవో) మర్యాదపూర్వకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు నాణ్యమైన వస్తువులు, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. అలాగే భక్తులతో మర్యాదగా వ్యవహరించి, ఆలయ ప్రతిష్ఠకు అనుగుణంగా సేవలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓ జయకుమారి, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్, పర్యవేక్షకులు వెల్ది సంతోష్, నులిగొండ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ అజయ్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వివరాలను శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ భీమేశ్వర ఆలయంలో డిజిటల్ చెల్లింపులు: భక్తుల కోసం పీఓఎస్(స్వైపింగ్) మిషన్ల సేవలు ప్రారంభం

**- ఆలయ అభివృద్ధిభక్తుల సౌకర్యమే లక్ష్యం: భీమేశ్వర స్వామి ఆలయంలో క్యాష్‌లెస్ సేవలను పరిశీలించిన ఈవో రమాదేవి**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 20
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఆధునిక, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం నగదు రహిత (క్యాష్‌లెస్) చెల్లింపుల కోసం 'పాయింట్ ఆఫ్ సేల్' (స్వైపింగ్) మిషన్ల సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ యంత్రాల నిర్వహణ మరియు వినియోగంపై ఇండియన్ బ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో ఆలయ సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి డెమో ప్రదర్శించారు. మరో రెండు నుండి మూడు రోజుల్లో ఈ పీఓఎస్ యంత్రాలు భక్తులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. వీటి ద్వారా భక్తులు నగదుతో పనిలేకుండా డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డులతో పాటు యూపీఐ (ఖ్యూ×) డిజిటల్ విధానాల ద్వారా సేవల రుసుములను సులభంగా చెల్లించవచ్చు. ఆలయంలోని ప్రధాన బుకింగ్ కౌంటర్, లడ్డూ కౌంటర్, కోడె మొక్కుబడి కౌంటర్, ప్రోటోకాల్ కార్యాలయం, విరాళాల కౌంటర్లలో ఈ డిజిటల్ సేవలను అందుబాటులోకి తెస్తున్నారు.భక్తులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందించడమే దేవస్థానం ముఖ్య ఉద్దేశమని ఆలయ ఈవో ఎల్. రమాదేవి తెలిపారు. నగదు రహిత లావాదేవీల ద్వారా భక్తులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా పారదర్శకమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. రానున్న




రోజుల్లో భక్తుల కోసం మరిన్ని వసతులు ప్రవేశపెడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వివరాలను దేవస్థాన పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ ప్రకటన ద్వారా తెలిపారు.

# ఏసీబీకి చిక్కిన కామారెడ్డి జిల్లా రాజంపేట ఎస్ఐ

**- రూ. 30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారి**

కామారెడ్డి జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 20


కామారెడ్డి జిల్లా రాజంపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) దువ్వల ఆంజనేయులు రూ.30,000 లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఓ కేసులో ఫిర్యాదుదారుని కుమారుడికి స్టేషన్ బెయిల్ మంజూరు చేయడంతో పాటు, చార్జ్‌షీట్ దాఖలు చేసే సమయంలో సాయం చేసేందుకు గానూ ఎస్ఐ ఆంజనేయులు లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో గురువారం తన నివాసంలో బాధిత వ్యక్తి నుంచి రూ. 30,000 స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రంగుచేతులతో పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎస్ఐ ఆంజనేయులును అరెస్టు చేసి హైదరాబాద్ నాంపల్లిలోని ఎస్పీఈ ౘ ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచినట్లు అధికారులు తెలిపారు. భద్రతా కారణాల రీత్యా ఫిర్యాదుదారు వివరాలను గోప్యంగా ఉంచారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ (9440446106) ద్వారా ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

# దీర్ఘకాలిక ప్రజా ఉద్యమాలకు సంసిద్ధమవుదాం

సిరిసిల్ల/ ఆగస్టు 20 ప్రజా దివాస్
సిరిసిల్ల నియోజకవర్గం ఎల్లారెడ్డిపేట మండలటౌన్ కమిటీవేయడం జరిగింది గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి పుట్టా రవి మాదిగ ఆధ్వర్యంలో సంస్థగత నూతన నిర్మాణంలో భాగంగా ఎల్లారెడ్డిపేట పట్టణకమిటీ ఎమ్మార్పీఎస్అధ్యక్షులుగా జేరిపోతుల సతీష్ మాదిగనుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ జాతి మరియు సమాజంలోని పీడిత వర్గాలు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారానికై ఉద్యమిస్తూనే దీర్ఘకాలికంగా మన పీడిత వర్గాలు ఎదుర్కొంటున్న కుల వర్గ లింగ మతపరమైన వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడవలసి ఉంది అంకిమముగా సాంఘిక



ఆర్థిక లింగ మతపరమైన వివక్షతలు లేని నూతన వ్యవస్థను అంటే మన మహనీయులు కలలుగన్న నవ సమాజాన్ని నిర్మించడానికి సుదీర్ఘ పోరాటాలకు సిద్ధమవుదాం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు కానాపురం లక్ష్మణ్ మాదిగ మండల ఇంచార్జ్ అందే సాముల్ మాదిగ ఆధ్వర్యంలోఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు గా జేరిపోతుల సతీష్ మాదిగఅధికార ప్రతిని అంతర్పుల అరవింద్ మాదిగప్రధాన కార్యదర్శి మేకల అజయ్ మాదిగ ఏనుగందుల అక్షయ మాదిగఉపాధ్యక్షులు ఏనుగందుల మహేష్ మాదిగ మస్కూరి హరీష్ మాదిగ మస్కూరి శ్రావణ్ మాదిగ కోశాధికారి అంతరపుల అభిషేక్ మాదిగ కార్యదర్శులు జల్లి దినేష్ మాదిగగ వివేక్ మాదిగ ఏర్పుల బన్నీ మాదిగ పంగా రాహుల్ మాదిగ అంతర్పుల తిరుపతి మాదిగ బి పేట మల్లేష్ మాదిగ ఏర్పుల హనుమయ్య మాదిగ అంతర్పుల ఎల్లయ్య మాదిగ అంతర్పుల గోపాల్ మాదిగ నరసయ్య మాదిగ కుల బంధువులు యువకులు తదితరులు పాల్గొన్నారు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు మండల ఇన్చార్జి అందే సామ్యూల్ మాదిగ

# వట్టిమల్ల గ్రామ ఆడబిడ్డ నికాహ్ వేడుకలో గ్రామ పంచాయతీ శుభాకాంక్షలు

కొనరావుపేట మండలం వట్టిమల్ల / ప్రజాదివాస్ ఆగస్టు 20


వట్టిమల్ల గ్రామానికి చెందిన మోహమ్మద్ షాబోద్దీన్ సమీనా దంపతుల ప్రథమ పుత్రిక నికాహ్ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతన వధూవరులను ఘనంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ తరపున నగదు కానుకను అందజేసి, ఆడబిడ్డకు శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ పంచాయతీ ప్రతినిధులు మాట్లాడుతూ, నికాహ్ అనే పవిత్ర బంధం ప్రేమ, పరస్పర గౌరవం, ఆనందాలతో చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. అల్లాహ్ కరుణాకటాక్షాలు నూతన దంపతులపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూవరులకు హృదయపూర్వక నికాహ్ శుభాకాంక్షలు ఇట్లు సర్పంచ్ గుండా వెంకటేష్ గౌడ్ ఉప సర్పంచ్ గంగారం సంపత్ గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ పెద్దలు వట్టిమల్ల గ్రామం

# తెర్లుమద్ది గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని

**సిద్దిపేట్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించిన గ్రామ సర్పంచ్ దుర్గవ్వ**

ముస్తాబాద్/ ఆగస్టు 20 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ సిద్దిపేట బస్ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామారెడ్డి నుంచి ఉదయం 6 గంటలకు బస్సు ప్రారంభించి ముస్తాబాద్ వయా తెర్లమద్ది ఇబ్రహీంపూర్ ,సాయంత్రం 6 గంటలకు సిద్దిపేట నుంచి బస్సు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే సిద్దిపేటకామారెడ్డి మధ్య నడిచే బస్సును ఇబ్రహీంపూర్, తెర్లుమద్ది మీదుగా నడిపించి, గ్రామస్థులకు కామారెడ్డికి వెళ్లే సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తే తెర్లుమద్ది గ్రామంలోని విద్యార్థులు, రోజువారీ కూలీలు, ఉద్యోగులు,ఇతర గ్రామస్థులకు ఎంతో రవాణా సౌకర్యం ప్రయోజనం చేకూరుతుందని సర్పంచ్ బైతి దుర్గమ్మ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే బస్సు సర్వీసు ప్రారంభించాలని డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు



# రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ముస్తాబాద్/ ఆగస్టు 20 ప్రజా దివాస్

పోతుగల్ గ్రామంలో 1,874 మంది లబ్ధిదారులకు కార్డుల పంపిణీ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము పోతుగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ- శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామానికి మంజూరైన కొత్త మరియు పాతవి రేషన్ కార్డ్స్ 1,874 మంది లబ్ధిదారులకు గురువారం ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలిసి కొత్తగా వచ్చిన రేషన్ కార్డులను పంపిణీ చేయుటకు ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ..పేద ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పారదర్శకమైన సేవల కోసమే ప్రభుత్వం వీటిని అందిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, వార్డు మెంబర్ జాంగా రాజు, గల్ఫ్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, మామిళ్ల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలు



ముస్తాబాద్/ ఆగస్టు 20 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం ముందర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ల బాల్రెడ్డి అరుట్ల మహేష్ రాజిరెడ్డి భాను దిటి నరసింహులు కర్ణాకర్ మాజీ ఎంపీటీసీ గుండెల శ్రీనివాస్ వార్డు సభ్యులు నరేష్ ఆత్మ కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రూపారెడ్డి కి విద్యార్థుల నివాళి



వీర్నపల్లి ఆగస్టు 20 ప్రజాదివాస్

ఇటీవల విద్యార్థుల చేతిలో దారుణ హత్యకు గురైన ప్రిన్సిపాల్ రూపారెడ్డి కి గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఎదగాలని కోరుకోవడమే ఆమె చేసిన పాపమా, విద్యా బుద్ధులు నేర్పడమే ఆమెకు శాపంగా మారిందా అని ప్రశ్నించారు.పట్టుమని పదిహేడేళ్లు లేని పిల్లలు కూడా, నరరూప రాక్షసులుగా తయారవడానికి కారణం ఎవరో ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం రవి మంజుల శ్రీనివాస్ కవిత కార్తీక్ విద్యార్థులు పాల్గొన్నారు

# కళాకారుల సంక్షేమమే లక్ష్యం వేములవాడలో ఐటీఎఫ్ సభ్యత్వ కార్డుల పంపిణీ

- బద్ది పోచమ్మ బోనాలతో ఘనంగా ప్రారంభమైన కార్యక్రమం
- పల్లె పాటలు, జానపద కళలను భావితరాలకు అందించాలని పిలుపు
- తెలంగాణ నలుమూలల నుంచి తరలివచ్చిన కళాకారులకు సభ్యత్వ ఐడీ కార్డుల ప్రదానం

వేములవాడ / ఆగస్టు 20 ప్రజాదివాస్

వేములవాడలోని మున్నూరు కాపు సత్రంలో ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫిల్మ్ అండ్ కల్చరల్ కౌన్సిల్ (ఐటీఎఫ్) ఆధ్వర్యంలో సభ్యత్వ కార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక సభ్యులు మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ హీరో), బుర్ర నటరాజ్ ఆధ్వర్యంలో శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన కళాకారులకు ఐటీఎఫ్ సభ్యత్వ ఐడీ కార్డులను పంపిణీ చేశారు. కళాకారుల సంక్షేమం, అభ్యున్నతే సంస్థ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. మట్టి వాసన ఎంత పరిమళిస్తుందో, పల్లె గొంతుక నుంచి వచ్చే పాట కూడా అంతే మధురంగా ఉంటుందని పేర్కొంటూ, జానపద కళలు, పల్లె సంస్కృతిని భావితరాలకు అందించే బాధ్యత కళాకారులపై ఉందన్నారు.కార్యక్రమంలో ప్రముఖ రచయితలు, గాయకులు పెంచాల రంగయ్య, ఆకునూరి దేవయ్య, పూడూరి సంజీవ్, రమేష్, డాక్టర్ నరేష్, డాన్స్ మాస్టర్ ఉమేష్ తమ పాటలు, ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. మున్నూరు కాపు సత్రం ఫౌండర్ డాక్టర్ కొండ



దేవయ్య పాల్గొని ఐటీఎఫ్ నిర్వాహకులకు, కళాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు, ఐటీఎఫ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేములవాడ పీఎం శ్రీ గర్ల్స్ హైస్కూల్‌లో ప్రేరణాత్మక సదస్సు: బాలికలతో ముచ్చటించిన పిల్లల వైద్య నిపుణురాలు

- లక్ష్య సాధనకు నిరంతర శ్రమ అవసరం: బాలికల పాఠశాలలో 'రోల్ మోడల్' అవగాహన కార్యక్రమం

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 20

వేములవాడ పట్టణంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ (బాలికల) ఉన్నత పాఠశాలలో "ఇంటరాక్షన్ ఆఫ్ గర్ల్స్ స్టూడెంట్స్ విత్ రోల్ మోడల్" అనే ప్రత్యేక ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రముఖ పిల్లల వైద్య నిపుణురాలు (పీడియాట్రిషిన్) డాక్టర్ ఎం. సింధు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ సింధు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి, సమాజంలో ఒక రోల్ మోడల్‌గా నిలవడానికి స్పష్టమైన లక్ష్యం, కఠిన





క్రమశిక్షణ మరియు సరైన ప్రణాళిక ఎంతో అవసరమని తెలిపారు. చదువుకునే వయస్సు నుంచే నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని, దాని సాధనకు అనునిత్యం శ్రమించాలని పిలుపునిచ్చారు. చదువులో వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. తన వ్యక్తిగత జీవితంలో ఎదురైన రకరకాల సవాళ్లను, కష్టాలను దాటుకుంటూ వైద్యాధికారిగా ఎలా స్థిరపడ్డారో వివరిస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. అనంతరం విద్యార్థినులు అడిగిన పలు సందేహాలకు, ప్రశ్నలకు ఆమె ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం డాక్టర్ సింధును శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎమ్ బున్నాజీతో పాటు ఉపాధ్యాయులు బొజ్జ కృష్ణ, మేడారం హరికృష్ణ, పి. సత్యనారాయణ, బాలరాజు, కె. రాధిక, సీహెచ్. అరుంధతి, బాబురాజ్, సరిత, స్వాతి, సవిత, సుచరిత, సునీత, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనలో రాష్ట్రంలో రెండో స్థానం సాధించిన రాజన్న సిరిసిల్ల జిల్లా

- జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర జూ+ాజు ఫోర్స్ ప్రశంసలు
- డ్రగ్స్ రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్లను తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 20

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా విశిష్ట ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానాన్ని దక్కించుకుంది.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో చూపిన కృషిని గుర్తించిన రాష్ట్ర జూ+ాజు ఫోర్స్, రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్ర స్థాయిలో రెండో స్థానానికి ఎంపిక చేసింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తోందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన ఒక్క పోలీస్ శాఖతో సాధ్యం కాదని, ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, యువత కలిసి భాగస్వాములై



సహకరించాలని కోరారు.ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా ముందుకు రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# రేషన్ కార్డులను అందించిన గ్రామ సర్పంచ్ భూక్య రాజు నాయక్



ముస్తాబాద్/ ఆగస్టు 20 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మన మోర్రపూర్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కొత్తగా మరియు పాత రేషన్ కార్డు దారులకు డిజిటల్ రేషన్ కార్డులను జారీ చేసిన వాటిని ఈరోజు ముస్తాబాద్ మండలం మొట్టపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య రాజు నాయక్ మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి కొత్తగా వచ్చిన రేషన్ కార్డులను లబ్ధిదారులైన ప్రజలకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ భూక్య రాజునాయక్ మరియు వార్డ్ సభ్యులు బాధవత్ నర్సింహా. జెల్ల మానస నరేష్ కుల సంగం అధ్యక్షులు సూర్య నాయక్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బాధవత్ గోవర్ధన్ నాయక్ జిపిఓ కార్యాదర్శి సీనియర్ మేటు రమేష్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**- దేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీయే మూలకారకుడు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**
**- తిప్పాపురం జంక్షన్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు**
**- యువతకు ఓటు హక్కు, మహిళలకు రిజర్వేషన్లు అందించిన మహానాయకుడు రాజీవ్ గాంధీ**
**- పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 20

వేములవాడ పట్టణంలోని తిప్పాపురం జంక్షన్ వద్ద భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుం మధు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రెండో రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా తిప్పాపురం జంక్షన్‌లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రెండో రాజు మరియు పట్టణ అధ్యక్షుడు తుం మధు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నేడు దేశం కంప్యూటర్, డిజిటల్, టెలికాం రంగాల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందంటే దానికి మూలకారకుడు రాజీవ్ గాంధీ అని వారు అన్నారు. అత్యంత పిన్న వయస్సులోనే దేశ ప్రధాని బాధ్యతలు చేపట్టి, 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కొనేలా భారత్‌ను తీర్చిదిద్దారని, నాటి ఆయన ఆలోచనా విధానమే నేటి సమాచార విప్లవానికి పునాది వేసిందని పేర్కొన్నారు. దేశంలో యువత పాత్ర అత్యంత కీలకమని నమ్మిన రాజీవ్ గాంధీ, యువ శక్తికి ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కల్పించేందుకు ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించారని తెలిపారు. దేశ రాజకీయాల్లో యువత క్రియాశీలకంగా మారడానికి ఆయన తీసుకున్న నిర్ణయమే కారణమని వివరించారు. అలాగే పంచాయతీ రాజ్, నగరపాలక సంస్థలకు రాజ్యాంగబద్ధ హోదా కల్పించి, అధికారాలను పల్లె సీమలకు చేర్చారని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి రాజకీయ సాధికారతకు బాటలు వేశారని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థుల కోసం నవోదయ విద్యాలయాలను స్థాపించారని



అన్నారు. దేశ సమగ్రత, శాంతి భద్రతల కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుడు రాజీవ్ గాంధీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పులి రాంబాబు, పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# ధర్మారంలో నిరుపేద యువతి వివాహానికి.. డ్రెస్సింగ్ టేబుల్ కానుక



కొనరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 20

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన నేరెళ్ల జమున అనే నిరుపేద రజక యువతి వివాహానికి కానుకగా డ్రెస్సింగ్ టేబుల్‌ను అందజేశారు. తల్లిదండ్రులు ఇద్దరూ మరణించడంతో తీవ్ర పేదరికంలో ఉన్న ఆ యువతి పెళ్లికి తమవంతు సహకారంగా ఈ సాయం అందించినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. సమాజంలో నిరుపేదలకు అండగా నిలిచేందుకు మున్ముందు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు సురేష్, ధర్మారం గ్రామ అధ్యక్షుడు పడిగె విజయ్, ప్రతినిధులు వెంకటేష్, అభిషేక్, రమణ, మహేష్, ప్రశాంత్ తో పాటు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మీడియా సమావేశంలో మున్సిపల్ పాలకవర్గంపై మాధవి రాజు విమర్శలు

**- బఫర్ జోన్ ఇళ్లపై చర్యలేవి ప్రతిపక్షంపై బురద చల్లే ప్రయత్నాలను ఖండించిన మాధవి**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 20

వేములవాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల తనపై మరియు పార్టీపై వచ్చిన పలు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షంలో ఉన్న తమ పార్టీ నాయకులు అక్రమ నిర్మాణాలపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రశ్నిస్తే, దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, పాలన పారదర్శకంగా సాగిందని స్పష్టం చేశారు. చేపూరి మధుకు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి ప్రాథమిక సంబంధం లేదని, కావాలనే కొందరు వ్యక్తులు తమ పార్టీపై అవాస్తవ ప్రచారాలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత పాలకులు అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు చులకన కాకూడదని సూచించారు. మున్సిపాలిటీలోని 24వ వార్డు పరిధిలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎవరు ఇచ్చారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో బఫర్ జోన్‌లోని ఇళ్లపై చర్యలు తీసుకుంటామని ప్రకటించిన అధికారులు, ఇప్పుడు ఆ దిశగా ఎలాంటి పురోగతి చూపకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 35 నుండి 40 మందికి నోటీసులు జారీ చేసి, అనంతరం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. తమకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నందునే ప్రజా సమస్యలు, అవినీతిపై గళమెత్తుతున్నామని తెలిపారు. స్థానిక ప్రజల ఆశీస్సులతోనే తాము వరుసగా ఐదుసార్లు



ప్రజాప్రతినిధులుగా గెలుపొందామని, 9 మరియు 10వ వార్డుల ప్రజల సహకారమే తమ బలమని పేర్కొన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు వెంగళ శ్రీకాంత్ గౌడ్, అనిత, వాసాల శ్రీనివాస్, లావణ్యలతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఏనుగు తిరుపతిరెడ్డి, నిమ్మచెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి రామచంద్రం, గూడూరి మధు, కొండ నరసయ్య, కనకయ్య, నీలం శేఖర్, క్రాంతి మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 లక్షల మంది గల్ఫ్ కార్మికులకు అండగా ఉంటాం

**- ఫిలిప్పీన్స్ పర్యటనలో విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

హైదరాబాద్ / ప్రజాధివాస్ ఆగస్టు 20



తెలంగాణ రాష్ట్ర ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ ప్రతినిధి బృందం ఫిలిప్పీన్స్ దేశ రాజధాని మనీలాలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయాన్ని సందర్శించి, అక్కడి అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. విదేశాల్లో నివసిస్తున్న ప్రవాస పౌరుల సంక్షేమం కోసం ఫిలిప్పీన్స్ ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలు, సంక్షేమ పథకాలపై ఆ దేశ అధికారులు తెలంగాణ బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఎం. వినోద్ కుమార్ నేతృత్వంలో సాగిన ఈ పర్యటనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి పాల్గొని, గల్ఫ్ దేశాల్లోని తెలంగాణ కార్మికులకు అందించాల్సిన సేవలు, రక్షణ చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఫిలిప్పీన్స్ పాటిస్తున్న వలస విధానాల అనుభవాలను అధ్యయనం చేసి, గల్ఫ్ దేశాల్లో ఉంటున్న సుమారు 15 లక్షల మంది తెలంగాణ కార్మికుల సంక్షేమానికి త్వరలోనే రాష్ట్రంలో ఒక సమగ్ర విధానాన్ని రూపొందిస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ పర్యటనలో భారత విదేశాంగ శాఖ ఫస్ట్ సెక్రటరీ నీలేష్ కుమార్ రాయ్ తెలంగాణ బృందానికి అవసరమైన పూర్తి సహకారాన్ని అందించారు.

# వేములవాడ మున్సిపల్ కమిషనర్‌కు ఏఐటీయూసీ వినతి: కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- మున్సిపల్ కార్మికులకు 26 వేల కనీస వేతనం ఇవ్వాలి: ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు డిమాండ్**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 20

వేములవాడ మున్సిపల్ కమిషనర్‌కు ఏఐటీయూసీ నాయకులు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఎదురవుతున్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవో ప్రకారం కార్మికులకు నెలకు 26 వేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రమాద భీమా మరియు ఇన్సూరెన్స్ పరిహారాన్ని 25 లక్షల రూపాయలకు పెంచాలని పేర్కొన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత మరియు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని, రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని కోరారు. విధుల నిర్వహణకు అవసరమైన పరికరాలను అందించాలని,







కార్మికులకు సబ్బులు, దుస్తులు, నూనెలు, సేఫ్టీ గ్లౌజ్ లు మరియు ఇతర భద్రతా పరికరాలను క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని తెలిపారు. రోజురోజుకూ వేములవాడ పట్టణం విస్తరిస్తున్నందున, దానికి అనుగుణంగా మున్సిపాలిటీలో పని భారం పెరుగుతోందని, ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. పెరిగిన జనాభా మరియు విస్తీర్ణానికి తగ్గట్టుగా కొత్త స్టాఫ్‌ను వెంటనే నియమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ డిమాండ్లను త్వరితగతిన నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందుల మల్లేశం, కార్మిక సంఘ నాయకులు రాజశేఖర్, గాజుల చంద్రయ్య, నాగరాజు, ప్రశాంత్, పిట్టల రాజశేఖర్, ముప్పిడి తిరుపతి, ఆల్వాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి నాణ్యత పరిశీలన

**సంకెపల్లిలో వాటర్ ట్యాంకులను తనిఖీ చేసిన అధికారులు ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించడమే లక్ష్యం: సర్పంచ్ పర్శరాములు**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 20



వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో గురువారం మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పర్శరాములు ఆధ్వర్యంలో మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్ ఏఈ శ్రావ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాణి గ్రామంలోని తాగునీటి ట్యాంకులను సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నీటి సరఫరా తీరు, ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేషన్, తాగునీటి నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గ్రామ ప్రజలకు నిరంతరం శుద్ధమైన, సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా అధికారులు, పంచాయతీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ జరపాలని సర్పంచ్ తెలిపారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బోయినపల్లి లోని చౌక ధరల దుకాణంలో ఆకస్మిక తనిఖీ

బోయినపల్లి మండలం /ప్రజాదివాస్ ఆగస్టు 20



ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు.మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ, ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల వివరాల నమోదు గురించి ఆరా తీశారు.. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.తనిఖీలో తహసీల్దార్ షరీఫుద్దీన్, తదితరులు ఉన్నారు.

# జిల్లాలో పలువురు ఎస్.ఐ ల బదిలీలు..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలువురు సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 20

1.ఉపేంద్ర చారి-తంగాళ్లపల్లి నుండి ఇల్లంతకుంట ఎస్.ఐ గా
2.అశోక్ -ఇల్లంతకుంట నుండి తంగాళ్లపల్లి ఎస్.ఐ గా
3.ప్రశాంత్ రెడ్డి -కొనరావుపేట నుండి వేములవాడ రూరల్ ఎస్.ఐ గా
4.రామ్మోహన్ - వేములవాడ టౌన్ నుండి కొనరావుపేట ఎస్.ఐ గా
5.వెంకట్రాజం- వేములవాడ రూరల్ నుండి సిరిసిల్ల టౌన్ ఎస్.ఐ గా

# కరీంనగర్ జిల్లాలో ఏసీబీకి అడ్డంగా దొరికిన జిపిఓ

- శంకరపట్నంలో ఏసీబీ దాడి: రూ. 20 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన జీపీఓ
- పట్టాదారు పాస్ పుస్తకం కోసం లంచం డిమాండ్: శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయంలో జీపీఓ శ్రీనివాస్ అరెస్ట్

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 20



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గ్రామ పాలనాధికారి (జీపీఓ) కంపేటి శ్రీనివాస్ రూ.20,000 లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఫిర్యాదుదారునికి సంబంధించిన భూమి రిజిస్ట్రేషన్ కోసం సిద్ధం చేసిన ఫీల్డ్ సర్వే నివేదికను సమర్పించి, పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేయించేందుకు జీపీఓ లంచం డిమాండ్ చేశారు. మొదట రూ.15,000 డిమాండ్ చేసిన శ్రీనివాస్, గురువారం అదనంగా మరో రూ.5,000 పెంచి మొత్తం రూ.20,000 ఇవ్వాలని కోరారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పథకం ప్రకారం గురువారం సాయంత్రం శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయంలో రూ.20,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రంగుచేతులతో పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, రసాయన పరీక్షలు నిర్వహించగా నేరం రుజువైనట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. అనంతరం జీపీఓను అదుపులోకి తీసుకుని కరీంనగర్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలను గోప్యంగా ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ (9440446106) ద్వారా సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# చలో రైతన్న అపారెల్ పార్క్ యూరియా గోదాం

- నిలువలు ఉన్న పంపిణీలో నిర్లక్ష్యం ఎందుకు..
- ప్రభుత్వ శాపమా- అధికారుల లోపమా

ముస్తాబాద్/ ఆగస్టు 20 ప్రజా దివాస్

అప్పారెల్ పార్క్ గోదాంలో నిల్వ ఉన్న 32 లారీల యూరియ ను వెంటనే రైతులకు పంచాలి సొల్ల క్రాంతి కుమార్ బీజేపీ మండల అధ్యక్షులు ముస్తాబాద్ రేపు ఉదయం 10 గంటలకు అప్పారెల్ పార్క్ గోదాంకు రైతులు అందరూ కార్యక్రమానికి హాజరు కాగలరు ఈ రాష్ట్ర ప్రభుత్వ రైతులకు యూరియా అందకుండా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. అప్పారెల్ పార్క్ గోదాంలో నిల్వ ఉన్న 32 లారీల యూరియాను అందరికీ సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తున్నాము లేనిపక్షంలో నిల్వ ఉన్న యూరియాను భారతీయ జనతా పార్టీ పక్షాన రైతులకు అందజేస్తాము ప్రతి గ్రామంలోని రైతులకు రేపు ఉదయం 10 గంటలకు గోదాంకు చేరుకోగలరు యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నా కానీ రైతులకు ఎందుకు సకాలంలో అందజేయడం లేదు యూరియా సకాలంలో వేయకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఉన్నందున వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా సరిపోయేంత ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము రాజన్న సిరిసిల్ల జిల్లా గోదాంలో నిల్వ ఉన్న సుమారు 32 లారీల యూరియా నిల్వ చేయడం దేనికి సంకేతం అన్నారు దేశానికి అన్నం పెట్టే రైతన్నకు యూరియా కష్టాలు ఏమిటి యూరియా నిల్వలు ఉన్న పంపిణీ లో నిర్లక్ష్యం ఎందుకు జరుగుతుంది ప్రతిరోజు రైతులు యూరియా కోసం వ్యవసాయ పనులు



మానుకొని షాపుల ఎదుట ఎదురుచూపులు ఏమిటి యాప్ పేరుతో ఆగమైతున్న రైతన్న ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు కావాల్సిన యూరియాను సకాలంలో అందజేయాలని లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండా గ్రామంలో ఆరోగ్య శిబిరం

ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు
రక్తపోటు, మధుమేహంపై అవగాహన
సర్పంచ్ నరేష్ నాయక్

కోనరావుపేట మండలం (వట్టిమల్ల) / ప్రజాదివాస్ ఆగస్టు 20



కోనరావుపేట మండలం జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆరోగ్య శిబిరం మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత శారీరక వ్యాయామం చేయడం, ఉప్పు మరియు అధిక చక్కెర వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. శిబిరంలో బీపీ పరీక్ష, షుగర్ పరీక్షతో పాటు అవసరమైన ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్య సూచనలు అందించారు. సర్పంచ్ నరేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సురేష్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ రషీద్, హెల్త్ అసిస్టెంట్ సవాయి నాయక్, ాచీవీ జ్యోతి, ఆశావర్కర్లు తీుయిత్రు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర ఆలయం లడ్డు కౌంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈవో

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 20

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలోని లడ్డు కౌంటర్‌ను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లడ్డు, పులిహోర ప్రసాదాల నాణ్యతను పరిశీలించి, భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు అందేలా ఎల్లప్పుడూ జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే కౌంటర్లలో పారిశుద్ధ్య పరిస్థితులు, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదేవిధంగా, లడ్డు, పులిహోర ప్రసాదాలను కొనుగోలు చేసిన భక్తులను, చిన్నపిల్లలను స్వయంగా పలకరించి ప్రసాదాల నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సూచనలను సైతం స్వీకరించారు. డ్యూటీలో గైర్హాజరైన సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన ఈవో, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటర్ సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న సిబ్బంది తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటిస్తూ ఐడీ కార్డు ధరించాలని సూచించారు. ఈ తనిఖీలలో డీఈఈ నవీన్ కుమార్, ఏఈఈ జయకుమారి, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్, పర్యవేక్షకులు వెల్ది సంతోష్, నలిగొండ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ అజయ్‌తో పాటు ఆలయ సిబ్బంది





పాల్గొన్నారు. ఈ వివరాలను శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రాజంపేట ఎస్సై..

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలోని ఎస్సై ఆంజనేయులు విధులు నిర్వహిస్తున్నాడు ఈ నేపథ్యంలో ఏసీబీ వలలో చిక్కుకోవడం గమనార్హం

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ అధికారి అవినీతి ఆరోపణల్లో చిక్కుకున్నారు. కేసు విషయంలో స్టేషన్ బెయిల్ ఇప్పించేందుకు లంచం డిమాండ్ చేసి, బాధితుడి నుంచి రూ.30 వేల నగదు తీసుకుంటుండగా రాజంపేట ఎస్సై ఆంజనేయులు ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. గురువారం మధ్యాహ్నం కామారెడ్డి పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రాజంపేట మండలానికి చెందిన ఓ వ్యక్తి కేసు విషయంలో



స్టేషన్ బెయిల్ కోసం ఎస్సై ఆంజనేయులును ఆశ్రయించినట్లు సమాచారం. పని చేసిపెడతానంటూ ఎస్సై తొలుత రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. చివరకు రూ.50 వేలకూ ఒప్పందం కుదిరినట్లు సమాచారం. ఇందులో భాగంగా బాధితుడు గతంలో రూ.20 వేలు ఎస్సైకి ఇచ్చినట్లు తెలుస్తోంది. మిగిలిన రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండటంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పథకం ప్రకారం గురువారం కామారెడ్డి పట్టణంలోని ఎస్సై నివాసంలో బాధితుడి నుంచి రూ.30 వేల నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి ఎస్సై ఆంజనేయులను పట్టుకున్నారు.

# అశ్వారావుపేటలో అడ్డూఅదుపు లేని 'ఇసుక మాఫియా':

**– రెవెన్యూ, పోలీసుల కళ్లముందే అక్రమ దందా... అధికారుల గుడ్డివైఖరి!**




ప్రజాదివాస్
అశ్వారావుపేట మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా 'మూడు పువ్వులు, ఆరు కాయలు' అన్న చందంగా జోరుగా సాగుతోంది. స్థానిక వాగుల నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, ట్రక్కుల్లో రోజూ వందలాది టన్నుల ఇసుకను తరలిస్తున్నారు. ఈ అక్రమ రవాణా వెనుక స్థానిక రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల పాత్ర స్పష్టంగా కనిపిస్తోందని, వారి అండదండలతోనే ఇసుక మాఫియా బరితెగించి ప్రవర్తిస్తోందని స్థానిక ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ను. తక్కువ ధరకే ఇవ్వాలిఅన్నారు ?అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ, పోలీస్ శాఖలు పూర్తిగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. రోజురోజుకూ ఇసుక దందా విస్తరిస్తున్నా, చెక్‌పోస్టులు ఉన్నా అధికారులు కనీసం అటువైపు కంటిచూపు కూడా చూడకపోవడం. అధికారుల నిర్లక్ష్యం, కారణంగా ప్రభుత్వానికి రావలసిన లక్షలాది రూపాయల 'సీనరేజ్' ఆదాయం గండిపడుతుంటే, అక్రమార్కుల జేబులు మాత్రం నిండుతున్నాయి.?నిబంధనలకు ప్రాతిపదిక లేదు – ప్రాణాలతో చెలగాటం:ఇసుక రవాణా చేస్తున్న ఏ ఒక్క ట్రాక్టర్‌కు, ట్రక్కుకు నెంబర్ ప్లేట్లు ఉండవు. వాహనాలు నడిపే డ్రైవర్లలో అత్యధికులకు కనీస డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేవు. ట్రాక్టర్లలో ఇసుక నింపి, పైన ఎటువంటి టార్పాలిన్ కప్పకుండా అతివేగంతో ఊళ్ల మధ్య నుంచి దూసుకెళ్తున్నారు.?రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారుల కళ్లలో ఇసుక పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.?గతంలో ఇదే రీతిలో అతివేగంగా వెళ్లిన ఇసుక ట్రాక్టర్ల కింద పడి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనలు ఉన్నాయి.?ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీనరేజ్ చెల్లించాల్సిన ఇసుకను నకిలీ దారుల్లో తరలిస్తూ, సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే ఒక ట్రాక్టర్ ఇసుకను రూ. 3,500 నుంచి రూ. 4,000 వరకు అమ్ముతూ దోచుకుంటున్నారు.?గు0జ్జేస్తామంటూ బెదిరింపులు డబ్బులతో సెటిల్మెంట్లు: అధికారుల మద్దతు ఉందనే ధీమాతో ఇసుక మాఫియా ఏకంగా ప్రజలనే బెదిరించే స్థాయికి చేరింది. "మా రవాణాకు అడ్డొస్తే ఎవరినైనా తొక్కిస్తాం... గుద్దేస్తాం" అంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఒకవేళ ప్రమాదాలు జరిగి ఎవరైనా గాయపడితే, పోలీసు కేసు కాకుండా డబ్బులతో సెటిల్మెంట్లు చేస్తూ వ్యవహారాన్ని రట్టు కాకుండా నొక్కేస్తున్నారు.?ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి:స్థానిక పోలీస్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని, భాగస్వామ్యాన్ని అరికట్టేందుకు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తక్షణమే రంగంలోకి దిగాలి. ఇసుక మాఫియాపై, వారికి సహకరిస్తున్న స్థానిక అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీస్ శాఖ ప్రత్యేక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేయడంతో పాటు అక్రమ ఇసుక దందాను పూర్తిగా అరికట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న విద్యాదాత సుభాష్‌రెడ్డికి ఘన స్వాగతం..

ప్రజాదివాస్
విద్యారంగ అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్న విద్యాదాత, ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని బుధవారం స్వదేశానికి చేరుకున్నారు. అమెరికా తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు 30 రోజులపాటు అమెరికాలో పర్యటించిన ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొని అక్కడి తెలుగు ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు.అమెరికా పర్యటన అనంతరం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న సుభాష్‌రెడ్డికి అభిమానులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అభిమానులు ఆయనతో కలిసి ఫొటోలు దిగుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ అమెరికా పర్యటన విజయవంతంగా సాగిందని తెలిపారు. అక్కడి తెలుగు సమాజంతో ఆత్మీయంగా గడిపిన అనుభూతి ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అమెరికాలోని తెలుగు ప్రజలు తనకు అందించిన ఆత్మీయత, గౌరవాన్ని ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు.విద్య, సామాజిక సేవా రంగాల్లో మరింతగా సేవలందించేందుకు కృషి చేస్తానని సుభాష్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యువతకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే లక్ష్యంతో ముందుకు




సాగుతున్నట్లు వెల్లడించారు.సుభాష్‌రెడ్డికి స్వాగతం పలికిన వారిలో జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బీబీపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పర రవీందర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, అశోక్‌గౌడ్, జనగామ ఉప సర్పంచ్ పాత స్వామి, నారాయణరెడ్డి, శేఖర్, మోకాల హనుమంతరెడ్డి, జనార్దన్‌రెడ్డి, బోదాసు సాయికుమార్, సిహెచ్ రవి, సిద్ధరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ పరిశుభ్రత, పచ్చదనంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి..

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు.కలెక్టరేట్‌లోని వివిధ శాఖలకు కేటాయించిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను సంబంధిత శాఖలు చేపట్టాలని ఆదేశించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఊటకుంటను జిల్లా



కలెక్టర్ పరిశీలించారు. కుంట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆవరణలో పచ్చదనం పెంపొందించేలా మొక్కలు నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా డబ్ల్యూడీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మొక్కను నాటారు. నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, వాటికి క్రమం తప్పకుండా నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం ప్రతి శాఖ బాధ్యతగా భావించి పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఆర్ఓ పాండు, ఏవో మసూద్ హైమద్, శిశు సంక్షేమ అధికారి ప్రసన్న, సీపీఓ మెగ్మా శ్రీధర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారి దామోదర్తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చిన్నపాటి వర్షానికి బురద నా నా ఇబ్బందులు...

ప్రజాదివాస్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మసీద్ రోడ్ లో ప్రభుత్వ పాఠశాల చిన్నపాటి వర్షం వస్తే బురదమయంగా మారి విద్యార్థులు రాకపోకలకు నానా అవస్థలు పడే పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ ప్రైమరీ మరియు హైయర్ ఎడ్యుకేషన్ నడుస్తూ ఉంది. ఈ పాఠశాలకు మట్టి వేసి ఎత్తు చేస్తే వర్షపు నీరు ఆగకుండా బయటకు వెళ్లే అవకాశాలుంటాయి బురద కూడా ఉండదు. కాబట్టి స్థానిక పాలకవర్గంగానే అధికారులు గానీ స్పందించి ఈ యొక్క పాఠశాలకు ఉన్నటువంటి సమస్యను పరిష్కారం చేయాలని ఈ ప్రాంత విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు



# ఉమ్రా యాత్రకు వెళ్తున్న కౌన్సిలర్ జహంగీర్‌కు శుభాకాంక్షలు తెలిపిన TGIDC మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల రెడ్డి

ప్రజాదివాస్
జహీరాబాద్:పవిత్ర ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ జహంగీర్ గారికి తెలంగాణ రాష్ట్ర



పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (ు+×ణజ) మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ శుభాకాంక్షలు తెలిపారు.మొహమ్మద్ తన్వీర్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్ధం ఉజ్వల్ రెడ్డి గారితో కలిసి కౌన్సిలర్ జహంగీర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు అందజేశారు.ఈ సందర్భంగా మొహమ్మద్ తన్వీర్ గారు మాట్లాడుతూ:"పవిత్రమైన ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ పవిత్ర యాత్రలో మన దేశం, తెలంగాణ రాష్ట్రం, జహీరాబాద్ ప్రజలతో పాటు సమస్త మానవాళి శాంతి, సౌభాగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలి. అల్లాహ్ ఈ యాత్రను స్వీకరించి, వారికి సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని కోరుకుంటున్నాను."ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మత పెద్దలు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి వైద్య భరోసా రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు..

**– ఆపదలో ఉన్న పేద కుటుంబానికి షబ్బీర్ అలీ అండ**

ప్రజాదివాస్




ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ పేద కుటుంబానికి వైద్య చికిత్స కోసం రూ.2.50 లక్షల విలువైన ఎల్‌ఓసీ మంజూరు చేయించి అండగా నిలిచారు.కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబరిపేట గ్రామానికి చెందిన రంగు నారగౌడ్ కుమారుడు రంగు లింగగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో చికిత్స చేయించుకోవడం కష్టంగా మారింది.ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన షబ్బీర్ అలీ నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి లింగగౌడ్‌కు అవసరమైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ తరఫున చికిత్స నిమిత్తం రూ.2,50,000 విలువైన ఎల్‌ఓసీని మంజూరు చేయించారు.ఆపద సమయంలో స్పందించి వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి లింగగౌడ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు షబ్బీర్ అలీ చేస్తున్న కృషిని స్థానికులు అభినందించారు.

# కొత్తగూడెంలో 22న జాబ్ మేళా

**రిలయన్స్ జియోలో 10 ఉద్యోగాలకు అవకాశం..**

**డిప్లొమా అభ్యర్థులకు ఆహ్వానం**

ప్రజాదివాస్
కొత్తగూడెం : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలోని బాబు క్యాంప్, రామాలయం గుడి ఎదురుగా ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో



ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రిలయన్స్ జియో సంస్థలో నెట్‌వర్క్ డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ పోస్టులకు మొత్తం 10 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలకు పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఈసీఈ, ఈఈఈ విభాగాల్లో డిప్లొమా పూర్తిచేసిన 2023, 2024, 2025, 2026 సంవత్సరాల ఫ్రెషర్స్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.12 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం అందనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతలు ఆదిలాబాద్, బెల్లంపల్లి, కామారెడ్డి, ఖమ్మం ప్రాంతాల్లో నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో జాబ్ మేళాకు హాజరై పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు రిలయన్స్ జియో మానవ వనరుల విభాగం 9391539320 నంబర్‌లో సంప్రదించాలని అధికారులు తెలిపారు.

TGTEL/25/A0827
ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక

21-08-2026

## ఏడు రకాల సన్నాలకే బోనస్ సెప్టెంబర్ 10 లోపు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి

ప్రజాదివాస్

ప్రభుత్వం సూచించిన 7 రకాల (ఆర్ ఎన్ ఆర్ -15048, బీ పి టీ -5204, డబ్ల్యూ జి ఎల్ -44, కెనామ్-1638, కె ఎన్ ఎం -7715, హెచ్ఎంటి సోనా ఘ జై శ్రీ రామ్ ) వరి సాగు చేస్తున్న రైతులు 10.09.2026 తేదీలోపు తప్పనిసరిగా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని రైతులను కోరుతున్నారు.డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ మరియు విత్తనాలు కొనుగోలు బిల్లు తీసుకుని, విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.అలాగే, సొంత విత్తనం లేదా ఇతర రైతుల నుంచి పొందిన విత్తనాలను వినియోగించే రైతులు రైతు ధృవీకరణ పత్రంతో పాటు సంబంధిత వివరాలను తమ పరిధిలోని ఏ ఈ ఓ కి సమర్పించాలని సూచించారు.నమోదు చేసిన వివరాలను సివిల్ సప్లైస్ శాఖకు అందజేయడం జరుగుతుందని, పోర్టల్‌లో నమోదు చేసుకున్న రైతులకే క్వింటాల్‌కు రూ.500 బోనస్ పొందేందుకు అర్హులు అవుతారని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.కావున ములకలపల్లి మండలంలోని వరి సాగు చేస్తున్న రైతులందరూ నిర్ణీత గడువులోగా తమ పంట వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని అధికారులు కోరారు.మండల వ్యవసాయ అధికారి ములకలపల్లి మండలం

## ఆదర్శనగర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన. చేసిన జహీరాబాద్ మున్సిపాల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి

ప్రజాదివాస్

జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ఆదర్శనగర్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. కాలనీవాసుల చిరకాల కోరికైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ గురువారం లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు కొబ్బరికాయ కొట్టి, సిమెంట్ కాంక్రీట్ పోసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.నాణ్యతతో, వేగంగా పనులు పూర్తి చేయాలి: మున్సిపల్ చైర్మన్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ: పట్టణంలోని ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నాం.ప్రతి వార్డులోనూ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం.ప్రస్తుతం ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించాం.అభివృద్ధికి నిరంతర కృషిజహీరాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు మున్సిపల్ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. కేవలం రోడ్లే కాకుండా డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీరు వంటి ప్రజా సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నామని తెలిపారు.ఆదర్శనగర్‌లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంపై స్థానిక ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రాంత రహదారి సమస్యను పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, సీనియర్ నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ రంగా అరుణ్ కుమార్ మరియు మున్సిపల్ పాలకవర్గానికి కాలనీవాసులు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో:మున్సిపల్ అధికారులు: డి.ఈ. మహేష్, ఏ.ఈ. వెంకటేష్ రాజకీయ ఘ ప్రజాప్రతినిధులు: జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ గౌడ్, సి.డి.సి. చైర్మన్ ముబీన్, వార్డు కౌన్సిలర్ రంగా అరుణ్ కుమార్, కౌన్సిలర్లు జహంగీర్, శ్రీధర్ రెడ్డి, అక్రమ్, నిజముద్దీన్, అతిక్ హక్కని సీనియర్ నాయకులు: శ్రీకాంత్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ఆదర్శనగర్ కాలనీ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించిన నాయకులు అజ్మాత్,(ఎన్.ఎస్.యు.ఐ.) యూత్ కాంగ్రెస్..

ప్రజాదివాస్



మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నాయకులు అజ్మాత్,(ఎన్.ఎస్.యు.ఐ.) యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక సాందీపని డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఐరెని సందీప్ కుమార్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశంలో ఓటు హక్కు వయసును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 61వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 326ను సవరించారని, 1988లో పార్లమెంట్ ఆమోదం పొందిన ఈ చట్టం 1989 మార్చి 28న అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.ఈ నిర్ణయం ద్వారా దేశంలోని కోట్లాది మంది యువతకు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములయ్యే అవకాశం లభించిందని అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని, ఓటు హక్కును బాధ్యతగా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మాత్,(ఎన్.ఎస్.యు.ఐ.) నాయకులు సోఫియాన్, సురేష్, రవి, కెవిన్, రాజేష్‌తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయం..

ప్రజాదివాస్



భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం (షబ్బీర్ అలీ నివాసం) వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి, ఆధునిక భారత నిర్మాణానికి ఆయన వేసిన పునాదులు చరిత్రలో నిలిచిపోయాయని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించేందుకు రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు ఎంతో కీలకమైనవని తెలిపారు.రాజీవ్ గాంధీ చూపిన అభివృద్ధి మార్గంలో నడుస్తామని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఐరేణి సందీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.

## మహిళా సాధికారతకు నాబార్డ్-సెట్విన్ సంయుక్త శిక్షణ

**- జహీరాబాద్‌లో 'ఎల్ఈడీపీ' శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభం**





ప్రజాదివాస్

మహిళల్లో స్వయం ఉపాధిని ప్రోత్సహించి, వారి ఆర్థిక స్వావలంబనను పెంపొందించడమే లక్ష్యంగా నాబార్డ్ ఆర్థిక సహకారంతో, సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శిక్షణా కార్యక్రమం జహీరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. స్థానిక సెట్విన్ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, సెట్విన్ స్టేట్ ఇన్‌చార్జ్ అమీనా భాను, నాబార్డ్ ప్రతినిధి కృష్ణతేజ, స్థానిక శిక్షణా కేంద్రం కోఆర్డినేటర్ శాలిని పసారి తదితరులు హాజరయ్యారు.ఈ ఎల్ఈడీపీ కార్యక్రమం ద్వారా మహిళలకు దుస్తుల తయారీ గృహాలంకరణ వస్త్రాల తయారీ తదితర అంశాల్లో నాణ్యమైన వృత్తి నైపుణ్య శిక్షణ అందించనున్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలు తాము నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడంతో పాటు చిన్న తరహా వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ ఒక ప్రతిష్ఠాత్మక సంస్థగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివిధ రకాల నైపుణ్య శిక్షణలను అందిస్తోందని తెలిపారు. జహీరాబాద్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో సెట్విన్ శిక్షణా కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. యువత, మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.అలాగే పీఎం--వికాస్ , ఎల్ఈడీపీ వంటి అనేక ప్రత్యేక కార్యక్రమాలను భవిష్యత్తులో జహీరాబాద్‌కు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని గిరిధర్ రెడ్డి తెలిపారు. స్థానిక ప్రజలు ప్రభుత్వం, వివిధ సంస్థలు అందిస్తున్న శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.సెట్విన్ స్టేట్ ఇన్‌చార్జ్ అమీనా భాను మాట్లాడుతూ మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ఈ శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. మహిళలు తమలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసుకుని స్వయం ఉపాధి మార్గంలో ముందుకు సాగేందుకు ఎల్ఈడీపీ మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.నాబార్డ్ ప్రతినిధి కృష్ణతేజ మాట్లాడుతూ మహిళలు, యువతకు ప్రభుత్వం మరియు వివిధ సంస్థలు అందిస్తున్న శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం శిక్షణ పొందడంతో ఆగిపోకుండా, కొత్త వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుని తమ కుటుంబాలకు ఆర్థిక వెన్నెముకగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం జహీరాబాద్ సెట్విన్ శిక్షణా కేంద్రం కోఆర్డినేటర్ శాలిని పసారి మాట్లాడుతూ స్థానిక మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు, స్వావలంబనతో జీవించేందుకు ఎల్ఈడీపీ ఒక గొప్ప అవకాశమని తెలిపారు. శిక్షణలో పాల్గొనే అభ్యర్థులకు అవసరమైన నైపుణ్యాలను నిపుణుల ద్వారా అందించనున్నట్లు వివరించారు.జహీరాబాద్‌లోని సెట్విన్ శిక్షణా కేంద్రంలో ఎల్ఈడీపీతో పాటు కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్, బ్యూటీషియన్, ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ వంటి పలు రాష్ట్రస్థాయి సర్టిఫికెట్ కోర్సులను సైతం అత్యంత నామమాత్రపు ఫీజుతో అందిస్తున్నట్లు శాలిని పసారి తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా శిక్షణకు హాజరైన మహిళలు మాట్లాడుతూ తమకు ఉపయోగకరమైన వృత్తి నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం కల్పించిన నాబార్డ్, సెట్విన్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను భవిష్యత్తులో స్వయం ఉపాధికి ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెట్విన్ ప్రతినిధులు, అధ్యాపక బృందం, స్థానిక ప్రముఖులు, శిక్షణ అభ్యర్థులు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధికి ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్న ఈ ఎల్ఈడీపీ కార్యక్రమం జహీరాబాద్ ప్రాంత మహిళలకు మంచి అవకాశంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## తిరుమలకుంటలో జర్నలిస్ట్ సతీష్ కుటుంబాన్ని కలిసిన తాటి వెంకటేశ్వర్లు

**- తినేటి విందులో పాల్గొని కుటుంబ సభ్యులతో సరదాగా ముచ్చటించిన మాజీ ఎమ్మెల్యే**

**- శ్రీ కోదండ రామాలయ నిర్మాణానికి సహాయం అందిస్తానని హామీ**

ప్రజాదివాస్

తిరుమలకుంట గ్రామానికి చెందిన గడ్డం పుల్లారావు-లక్ష్మీకాంతం దంపతుల తనయుడు, జర్నలిస్ట్ గడ్డం సతీష్ స్వగృహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బూర్గంపహాడ్--అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విచ్చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుటుంబ సభ్యులు తాటి వెంకటేశ్వర్లుకు ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన తినేటి విందులో పాల్గొన్న తాటి వెంకటేశ్వర్లు, సతీష్ కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆత్మీయంగా గడిపారు. తాటి వెంకటేశ్వర్లు తమ ఇంటికి రావడం పట్ల సతీష్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది.అనంతరం తోగ్గూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు తాటి వెంకటేశ్వర్లును కలిసి ఆలయ నిర్మాణానికి తక్షణ సహాయం అందించాలని కోరారు. దీనిపై తాటి వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందిస్తూ, తమ వంతు సహాయం తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ నాయకులు జుజ్జూరి వెంకన్నబాబు, సున్నం రామలక్ష్మయ్య, పానుగంటి లక్ష్మణ్‌రావు, మాడి ముత్యాలరావు, మడకం ముత్యాలరావు, చెన్నారావు, కొనకళ్ల శ్రీనివాస్, కక్కిరాల లక్ష్మీనారాయణ, జుజ్జూరి సాయి, పానుగంటి చెన్నకేశవులు, కుర్సం వీరరాజు, గొల్లపల్లి మహేష్, నాగుల సాయి తదితరులు పాల్గొన్నారు.

28